వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 18 ఫిబ్రవరి 2024


# కుంపిణీపురంలో బండలాగుడు పోటీలు

రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన నందలూరు మండలం కుంపిణీపురం భోగా ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా టిడిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు శనివారం బండలాగుడు పోటీలు ప్రారంభించారు. అంతకు ముందు ఆయన ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలో పర్యటించారు. ఆయన వెంట జనసేన పార్టీ నియోజకవర్గ నేత అతికారి క్రిష్ణ, టిడిపి నేత మేడా విజయశేఖర్‌రెడ్డి, ఎద్దుల విజయసాగర్, ధన్య, సుబ్బనర్సయ్య నాయుడు ఉన్నారు.

# బీజేపీ ఉడత ఊపులకు కాంగ్రెస్ భయపడదు

వేంపల్లె, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



ఎన్నికలవేళ కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ పార్టీ బ్యాంకు ఖాతాలను స్తంభింపచేయడం, పతనమైన బీజేపీ నైతిక విలువలకు తేటతెల్లం చేసిందని మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. సుప్రీంకోర్టు తీర్పుతో ఎన్నికల బాండ్ల నిషేధం అమలులోకి వచ్చిన క్షణం నుండి అక్రమ మార్గాలలో వేలకోట్ల రూపాయల ఎన్నికల ఫండ్ పొందిన బీజేపీకి ఓటమి భయం పట్టుకుందని తులసిరెడ్డి అన్నారు. ప్రతిపక్షాలను వేధించి పైశాచిక ఆనందాన్ని అనుభవిస్తూ గెలుపుపై బీజేపీ పగటికలలు కంటోందని తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. రహస్యమూలాల నుండి క్విడ్‌ప్రోకో ద్వారా వేల కోట్ల రూపాయలు ఎన్నికల ఫండింగ్ పొందిన హీనచరిత్ర బీజేపీ సొంతమైతే, పారదర్శకత, జవాబుదారీతనం కోసం సమాచారహక్కు చట్టాన్ని అమలులోకి తెచ్చిన ఘనతచరిత్ర కాంగ్రెస్ పార్టీది అన్నారు.

# అవ్వ ఇంటికి వచ్చి వెళుతూ మృత్యువాత

## గుర్తుతెలియని వాహనం ఢీకొని ఇద్దరి దుర్మరణం





రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

ఇద్దరు యువకులు అవ్వను చూసి తిరుగు ప్రయాణంలో ఇంటికి వెళ్తూ మార్గమధ్యంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని దుర్మరణం చెందిన సంఘటన శనివారం తెల్లవారుజామున కడప-రేణిగుంట జాతీయ రహదారిలోని రామాపురం వద్ద చోటు చేసుకుంది. నందలూరు మండలం ఆడపూరు గ్రామానికి చెందిన ధర్మిశెట్టి ఈశ్వరయ్య, పుల్లంపేట మండలం వత్తలూరు గ్రామంలో ఉంటున్న అవ్వ వద్దకు మిత్రుడుతో కలిసి వెళ్లారు. రాత్రి అవ్వను చూసి తిరుగు ప్రయాణంలో ఇంటికి వెళ్తుండగా శనివారం అర్ధరాత్రి దాటా ఈశ్వరయ్య అతని స్నేహితుడు పెంచటయ్య, మోటారు బైకుపై వెళ్తున్న వారిని వాహనం ఢీకొనడంతో వారు ఎగిరి రోడ్డుపై పడి అక్కడికక్కడే మృతి చెందారు. వాహనదారులు చూసి వెంటనే పోలీసులుకు సమాచారం ఇచ్చారు. మన్నూరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వారి మరణంతో ఆడపూరు గ్రామంలో విషాదం నెలకొంది.

# ఈవిఎం స్ట్రాంగ్ రూములను పటిష్టం చేయండి

## అన్నమయ్య జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

మదనపల్లె, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :



మదనపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసే ఈవిఎంల స్ట్రాంగ్ రూములను భద్రతాపరంగా పటిష్టవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అధికారులతో కలసి సందర్శించారు. మొదటగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలపై ఆరా తీశారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో అవసరనమైన సౌకర్యాలు ఉన్నాయా, ప్రతి కేంద్రానికి పిఎస్ నెంబర్లు ఏర్పాటు చేశారా వంటి అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకొన్నారు. అనంతరం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఏర్పాటు చేయనున్న ఈవీఎంల స్ట్రాంగ్ రూములను విస్తృతంగా తిరిగి ప్రతి గదిని పరిశీలించారు. నియోజకవర్గాల వారీగా ఈవిఎంల భద్రపరిచే గదులను పరిశీలించారు. మదనపల్లె పట్టణం, గ్రామీణ, నిమ్మనపల్లె, రామసముద్రం మండలాల ఈవిఎంలను భద్రపరచడం జరుగుతుందని కలెక్టర్‌కు ఆర్డీఓ వివరించారు. స్ట్రాంగ్‌రూముల్లో ఏమైనా లీకేజి, మరమ్మత్తులపై పరిశీలించారు. ఈవిఎంల స్వీకరణ, పంపిణీ కార్యక్రమానికి పక్కా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లు లేకుండా ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల మేరకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేసి ఎన్నికలను విజయవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ హరిప్రసాద్, మున్సిపల్ కమీషనర్ ప్రమీల, తహశీల్దార్ రమాదేవి, ఎన్నికల సూపర్ వైజర్లు, సెక్టరోల్ అధికారులు, బిఎల్ఓలు పాల్గొన్నారు.

## వడ్డెపల్లెకు టిడిపి యువనేత

# మండిపల్లి రాంప్రసాద్ సొంత నిధులతో బోరు





లక్కిరెడ్డిపల్లి ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

శనివారం రోజు సాయంత్రం లక్కిరెడ్డిపల్లి మండలం, కుర్నూతుల గ్రామం .వడ్డేపల్లి గ్రామస్తులు త్రాగునీటి కోసంలి ఇబ్బందులు పడుతున్న విషయం తన దృష్టికి తీసుకురాగా, తన సొంత నిధులతో (లక్ష రూపాయలతో) బోరుబండి పిలిపించి టెంకాయ కొట్టి, ప్రారంభించిన రాయచోటి నియోజకవర్గ టిడిపి యువ నాయకులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కార్యక్రమానికి వెళ్లిన మండిపల్లి రాముడన్నకు బీసీ నాయకులు మరియు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.

# వాలంటీర్ల సేవలు అభినందనీయం

## ఎమ్మెల్యే డాక్టర్ సుధ

బద్వేలు రూరల్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల సమస్యలు పరిష్కరించాలంటూ ఏ రాష్ట్రంలో లేనివిధంగా సచివాలయ వ్యవస్థను తీసుకుని వచ్చి వాలంటీర్ల ద్వారా ప్రజల ముంగిటకే సంక్షేమ పథకాలను తీసుకెళ్లడం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ సుధ, మున్సిపల్ ఛైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ గోపాల స్వామి, మున్సిపల్ అధ్యక్షులు సుందరరామిరెడ్డి, కన్వీనర్ యద్దారెడ్డి అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పలువురు వాలంటీర్ల సేవలను అభినందించి సేవామిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురస్కారాల ప్రధానోత్సవ అవార్డు లను ఎమ్మెల్యే డాక్టర్ సుధతో పాటు మున్సిపల్ ఛైర్మన్ రాజ గోపాల్‌రెడ్డి అంద జేశారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలలో అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు వారధిగా ఉంటూ వాలంటీర్లు ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. పెన్షన్లు మొదలుకుని ప్రజలకు అవసరమైన పథకాలన్నింటికి వారికి తెలియజేయడంతో పాటు వారికి అసవసరమైన కుల ధృవీకరణ, ఆదాయ, తదితర సర్టిఫికెట్లు సచివాలయం ద్వారా సులువుగా అందించేందుకు వాలంటీర్లు తోడ్పాటునందిస్తు న్నారనా న్రు. సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శనీయమని వారు కొనియాడారు. వీరి సేవలకు గుర్తింపుగా మరియు వారిలో నూతన స్ఫూర్తిని నింపేలా ముఖ్యమంత్రి వారికి సేవామిత్ర, సేవావజ్ర లాంటి పథకాలు ప్రవేశపెట్టడం హర్షించదగిన విషయమన్నారు. ఇలాంటి పురస్కారాల ద్వారా వాలంటీర్లలలో నూతనోత్తేజం పెల్లుబుకుతుందన్నారు. తద్వారా ప్రజలకు తమ సేవలను మరింత విస్ర ృతం చేసి ప్రజల అవసరాలను సచివాలయ దృష్టికి తసుకెళతారన్నారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ క్రిష్ణతో పాటు సగర కార్పోరేషన్ ఛైర్మన్ రమణమ్మ, స్వ చ్ఛం ఆంధ్ర కార్పోరేషన్ డైరెక్టర్ కేశవరెడ్డి, అధికార ప్రతినిధి వెంకటేశ్వర్లు, సింగ సాని శివయ్య, బిజ్జం రమణ, దుద్దుకూరు సత్యనారాయణ, బండి చెన్న య్య, అనిల్‌కుమార్‌రాజు, చెన్నక్రిష్ణారెడ్డి, మౌలాలి, వెంకటసుబ్బయ్య

# అడుగడుగునా అక్కున చేర్చుకుంటున్న ప్రజలు

## ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి





ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పట్టణంలో ఎన్నికల ప్రచారం చేపట్టినప్పటి నుండి ఇప్పటి వరకు అడుగడుగునా ప్రజలు తమను ఆప్యాయంగా అక్కను చేర్చుకుంటు న్నారని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైయస్సార్ కాంగ్రేస్ పార్టీ గెలిపించేందుకు సిద్ధమయ్యారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి సంతోషాన్ని వెలిబుచ్చారు. శనివారం స్థానిక రెండో వార్డులో కౌన్సిలర్ ద్వార్శల భారతి, ద్వార్శల భాస్కర్ రెడ్డి, యువ నాయకులు ద్వార్శల గురునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి, మరోపక్క సతీమణి రాచమల్లు రమాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెల్లి వైయస్సార్ కాంగ్రేస్ పార్టీ జగన్ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు వాటి లబ్ది గురించి ప్రజలకు వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్య ర్థించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మీడియాతో మాట్లాడుతూ స్థానిక కౌన్సిలర్ ద్వార్శల భారతి, భాస్కర్‌రెడ్డి, యువ నాయకులు గురునాధ్ రెడ్డిలు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరి ష్కరిస్తూ ప్రజాభిమానాన్ని పొందడం అభినందనీయం అన్నారు. ఇప్పటికే ఈ వార్డులో ఒక కోటి 20లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. వార్డులో ఎక్కడ కూడ సిమెంట్ రోడ్డు వేయని ప్రాంతం లేకపోవడం స్థానిక నాయకత్వ కృషి స్పష్టమవుతుందని అన్నారు. వైసిపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథ కాల వల్ల ప్రతి కుటుంబానికి లబ్ది చేకూరడంతో ప్రజల ఆనందానికి అవధులు లేవ ని తెలిపారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తిరిగి వైఎస్ఆర్ కాంగ్రేస్ పార్టీ జెండా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని, ఎమ్మె ల్యేగా తనని గెలిపించేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. ప్రచారంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆప్కాబ్ ఛైర్మెన్ మల్లెల ఝాన్సీరాణి, రాయలసీమ పోలీస్‌కంప్లైంట్ అథారిటి మెంబర్ నాగశేశారెడ్డి కౌన్సిలర్లు షేక్ కమాల్‌బాష, కోఆప్షన్ సభ్యులు మల్లికార్జున యాదవ్, బీసీ కార్పొరేషన్ డైరె క్టర్లు వెంకటరమణ, మురళీ, వైసిపి మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రశాంత ఎన్నికల నిర్వహణ బాధ్యత

# పోలీసు సెక్టోరియల్ అధికారులదే

## జాయింట్ కలెక్టర్ ఫర్హాన్‌అహ్మద్‌ఖాన్

పీలేరు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాల్సిన బాధ్యత పోలీసు సెక్టోరియల్ అధికారులదేనని జేసీ ఫర్హాన్‌అహ్మద్ ఖాన్ తెలిపారు. పీలేరు నియోజకవర్గంలోని సెక్టోరియల్ అధికారులు పోలీసులు సెక్టోరియల్ అధికారులు వారి విధులు బాధ్యతలు,ఈవీఎంల వాడకంపై జేసీ శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శిక్షణ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెక్టోరియల్ అధికారులు, తాము కేటాయించిన పోలింగ్ కేంద్రాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాల పరిశీలన దగ్గర నుంచి పోలింగ్ ప్రక్రియ ముగిసి ఈవీఎంలు స్టాంగ్ రూమ్‌లలో భద్రపరిచే వరకు కీలక బాధ్యతలు వారిపై ఉందన్నారు. నార్మల్ క్రిటి కల్, వల్న రబుల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి వాటిని మ్యాపింగ్ చేసి పోలీసు సెక్టోరల్ అధికారులతో కలిసి ముందుగానే ఆయా పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు నిర్భయంగా ఓటు వేసేలా చర్యలు తీసు కోవాలని సెక్టోరల్ అధికారులను ఆదేశించారు. పీలేరు నియోజకవర్గంలో 281 పోలింగ్ కేంద్రాలు ఉండగా వాటిలో 93 వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలను గుర్తిం చామని, వాటిఅన్నింటిలోనూ వెబ్ క్యాస్టింట్ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆతరువాత ఆయన ఈవీఎంల పనితీరుపై అధికారులకు అవగాహన కల్పించారు. అంతకు ముందు ఈవీఎంలు భద్రపరిచే ందుకు స్ట్రాంగ్ రూమ్‌గా ఎంపికచేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. కళాశాలలోని గదులను పరిశీ లించి స్ట్రాంగ్ రూము ఏర్పాటుకు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనలు మేరకు వాటిని తయారు చేయాలని ఆదేశించారు. ఎన్నికల విధులలో బీఎల్ఓల పాత్ర చాలా కీలకమైనదన్నారు. పోలింగ్ సరళి పూర్త య్యే వరకు కీలక పాత్ర పోషిస్తారన్నారు. పోలింగ్ కేంద్రాలలో మౌళిక వసతులు, విద్యుత్, నీరు వంటి సౌకర్యాలు, ఎటువంటి ఇబ్బందులు తలెత్త కుం డా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో రాయచోటి డీఎస్పీ మహ బూబ్ బాషా, ఈఆర్ఓ రమా, ఏఈఆర్ ఓలు నియోజకవర్గంలోని ఆరు మండలాల తహ శీల్దార్లు మహబూబ్ బాషా, నయాజ్‌అహ్మద్, ప్రియదర్శిని, విజయకుమారి, శ్రీనాధ్, ఖతీజున్‌ఖుద్రా, సీఐ మోహన్‌రెడ్డి, ఏడీఏలు ఈడీటీ సుబ్రమణ్యం పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై టిడిపి ధర్నా

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని పలు ప్రజా సమస్యలపై టిడిపి ఇన్చార్జ్ జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తూ స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సంధర్భంగా పట్టణంలోని పారిశుద్ధ్య వ్యవస్థ పెరుగుతున్న దోమలు, 500కోట్ల నిధుల మంజూరు, చెత్త పన్ను, కాలువల ఆధునీకరణ, పట్టణంలో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయన్న అంశాలపై అధికారులను నిలదీశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ప్రజాసంకల్పయాత్రలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని విమర్శించారు. ప్రతి సంవత్సరం ప్రొద్దుటూరు అభివృద్ధికి 500కోట్ల నిధులు తెస్తానన్న హామి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. పారిశుద్ధ్య వ్యవస్థ వల్ల దోమలు వృద్ధి చెందుతున్నాయని విమర్శించారు. ఇప్పటికైన అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ఆయన పేర్కొన్నారు. లేకపోతే రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం ప్రభుత్వమేనని ఈ సమస్యలను పరిష్కరిస్తామని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బండి విజయ భాస్కర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు జబీవుల్లా, మహిళా అధ్యక్షురాలు భోగాల లక్ష్మి నారాయణమ్మ, కోటాశ్రీదేవి, పద్మావతి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.


టిడిపి గెలుపును ఎవరూ ఆపలేరు

సిఎం సురేష్‌నాయుడు

2లో

సిఎం సహాయనిధి పేదలకు వరం

జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి

2లో

# లక్ష్యం లేని నాయకుడు జగన్

## మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి విఫలమై ఒక లక్ష్యం లేని నాయకుడిగా మిగిలి పోయా రని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పేర్కొన్నారు. శని వారం మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డు మౌలానాఆజాద్ వీధులలో నిర్వహించిన బాబుష్యూరిటి భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంధర్భంగా తెలుగుదేశం పార్టీ సంక్షేమ పథకాల ముందస్తు మేనిఫెస్టోను ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి, తేదేపా కడప పార్లమెంట్ సెక్రటరీ సిద్ధారెడ్డి, నాగమునిరెడ్డి, తేదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు, యువ నాయకులు బచ్చుల వీరప్రతాప్, స్ధానిక నాయకులు బద్వేలి రవీంద్రారెడ్డి, మేస్త్రీ బాష, బేపారి గౌస్‌బాష, యర్రబల్లి హుస్సేన్, మాజీ సర్పంచ్ వెలవలి ప్రతాప్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు వద్ది బాలుడు, తలారి పుల్లయ్య,పాములేటి నరసింహులు పాల్గొన్నారు.

# చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అన్నదానం



ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పట్టణంలో సీమాంధ్ర బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, శ్రీకృష్ణాలయ యాదవ సేవాకమిటి అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వ ర్యంలో ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమం కొనసాగుతున్న సంగతి తెలి సిందే. అందులో భాగంగా శనివారం స్ధానిక కొర్రపాడు రోడ్డులోని పాత బస్టాండ్ ఆవరణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సంధర్భంగా చుట్టుప్రక్కల ప్రాంతాల నుండి వచ్చిన ప్రయాణికులు పట్టణంలోని నిరాశ్రయులు, నిరుపేదలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. భవిశ్యత్తులో ఆయన మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేలా శక్తి సామర్ధ్యాలను ప్రసాదించాలని వారు భగవంతున్ని ప్రార్ధించారు. ఈ కార్య క్రమంలో చల్లా రవిశంకర్‌యాదవ్, మూరబోయిన శ్రీనివాస్‌యాదవ్, సీతం పల్లి రమణ, నల్లం రవిశంకర్, యేసునాధరెడ్డి, శివ, బోడెం ప్రసాద్, జయచంద్ర పాల్గొన్నారు.

# సిద్ధం బహిరంగ సభకు తరలిరండి

## ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి పిలుపు



ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

అత్యంత ప్రతిష్టాత్మకంగా నేడు అనంతపురం జిల్లా రాప్తాదులో నిర్వహిస్తున్న సిద్ధం బహిరంగ సభకు తరలిరావాలని ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్‌రెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికలకు వైసిపి శ్రేణులు ధైర్యంగా ప్రజల ముందుకు వెల్లేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ది చేకూరిన నేపధ్యంలో అనంతపురం జిల్లా రాప్తాదులో నిర్వహిస్తున్న సిద్ధం బహిరంగ సభకు తరలి వెల్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సభకు ప్రొద్దుటూరు నియోజికవర్గంలోని వైసిపి శ్రేణులు కదలి రావాలని పిలుపు నిచ్చారు. నేటి ఉదయం ప్రచారం అనంతరం రాజన్న భోజనం దగ్గర నుండి బయలుదేరుతామని తెలిపారు. ప్రతి ఒక్కరు ఉదయం రాజన్న భోజనం క్యాంటీన్‌కు చేరుకోవాలని తెలిపారు.

# ప్రతిభకు 'పుట్టా' సత్కారం

ఖాజీపేట, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



టిడిపి సోషల్ మీడియా లో నియోజికవర్గం లోని తెలుగుదేశం పార్టీ చేపడుతున్న కార్యక్రమాల గురించి విస్తృతంగా ప్రచారం చేస్తూ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచ కాల గురించి ఎప్పుటికప్పుడు సోషల్ మీడియాలో టిడిపి కోసం బాగా కష్టపడుతున్న ఐ టిడిపి సభ్యులకు నియోజికవర్గ పరిధిలో సత్కరించారు. ఇందులో భాగంగా ఖాజీపేట మండలానికి చెందిన టిడిపి నియోజికవర్గ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి తుట్టే రాము యాదవ్‌కు మొదటి స్ధానం దక్కింది. ఈ మేరకు మైదుకూరు టిడిపి ఇన్చార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ చేతులమీదుగా టిడిపి కార్యాలయంలో రాము యాదవ్‌ను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనం తరం తుట్టే రాము యాదవ్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలుగుదేశంపార్టీ చేపడుతున్న కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా బలంగా ప్రజల్లోకి తీసు కెల్లి పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.

# డైరీ ఆవిష్కరణ

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రిలో డాక్టర్ సీపీ ఆనంద్ బాబు మెడికల్ సూపరింటెండెంట్ చే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం 2024 డైరీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు తాలూకా ప్రెసిడెంట్ ఎంవీ ప్రభా కర్ రావు, సెక్రటరీ డి.రామచంద్ర, డాక్టర్ పి.నరసింహ ప్రొద్దుటూరు తాలూకా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# 30శాతం ఐఆర్ ఇస్తూ ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలి



ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు ఏపీ జాక్ ఆధ్వర్యంలో తాలుకా పరిధిలోని ఉద్యోగులు శనివారం ఎన్జీఓ హోమ్ నండి బయలుదేరి 30శాతం ఐఆర్, పెండింగ్‌లో ఉన్న డీఏలే, 3సంవ త్సరముల నుండి పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవ్ ఎన్‌క్యాష మెం ట్, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయడం గురించి, పొరుగుసేవ సిబ్బం ది జీతాలు పెంచుట, సీపీఎస్‌ను వెంటనే రద్దు చేసి ఓప్స్ ఇవ్వాలని నినాదాలు చేస్తూ పుట్టపర్తి సర్కిల్ మీదుగా తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెల్లి అక్కడ శిబిరంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి జాక్ చైర్మెన్ రఘురామిరెడ్డి మాట్లాడుతూ మాకు రావాల్సిన 15న్యాయమైన కోర్కెలను ఉద్యో గుల మీద ప్రభుత్వం మొండి వైఖరి ప్రదర్శించకుండా వెంటనే విడుదల చేయా లని డిమాండ్ చేశారు. అలా చేయని ఎడల సుమారు 64లక్షల మంది ఉద్యోగుల రుచి చూడవలసి వస్తుందని హెచ్చరించారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్యాం సుందర్ రెడ్డి మాట్లాడుతూ మాకు విడుదల చేయాల్సిన బకాయిలు 23000వేల కోట్లుమాత్రమే అని చెబుతున్నారు కానీ మా లెక్కల ప్రకారం 33000వేల కోట్లు బకాయిలు ఉన్నాయన్నారు. ఒక్కొక్క ఉద్యోగికి 4లక్షల రూపాయల బాకీ ఉందని, ఈ ప్రభుత్వంలో చేసిన బకాయిలు ఇప్పుడే ఇవాళ కానీ ఎప్పుడో 5నెలల తరువాత ఇస్తాం అనడం సరైంది కాదన్నారు. ఏపీ జాక్ కన్వీనర్ రామ సుబ్బ య్య, విశ్రాంత ఉద్యోగుల కార్యదర్శి వెంకటయ్య, వైస్‌ప్రెసిడెంట్ రంగా రెడ్డి, యూటిఎఫ్ రాష్ట్ర నాయకులు రవీంద్ర, ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సదాశివయ్య, పెన్నానర్ల గౌరవ అధ్యక్షులు జయరామిరెడ్డి, దస్తగిరి రెడ్డి, ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ జయమ్మ, కన్వీనర్ సుజాత, సీపీస్ లీడర్ మధు, మాజీ కార్య దర్శి వెంకటేశ్వర్లు, శివరామానుజం, జయంతి కుమారి, క్లాస్4 ఎంప్లాయీస్ రెడ్డన్న, ఏపీ ఎన్జీఓనాయకులు, పెద్దఎత్తున వివిధ డిపార్ట్‌మెంట్‌ల నుండి, విశ్రాంత ఉద్యోగులు సుమారు 400మంది పాల్గొన్నారు. పాల్గొన్న వారందరికి జాక్ చైర్మెన్ రఘురామిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం



ఖాజీపేట, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

బాబుష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా శనివారం ఖాజీపేట మండలం అగ్ర హారం గ్రామంలో గడప గడపకు తిరుగుతూ తెలుగు దేశం పార్టీ విడు దల చేసిన మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాల గురించి మైదుకూరు టిడిపి ఇంచార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మహాశక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి ఇంటికి దీపం పథకం కింద మూడు గ్యాస్ సిలిం డర్లు ఉచితంగా అందిస్తారని, ఆడబిడ్డ నిధి కింద 18సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు 1500 చొప్పున ప్రతినెల అకౌంట్‌లలో జబచేయడం జరుగు తుంద న్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అందరికి 15వేల రూపా యలు తల్లికి వందనం కింద జమచేయడం, అన్నదాత పథకం కింద రైతులకు సంవత్సరానికి 20వేల రూపాయలు రైతుల అకౌంట్‌కు జమ చేయడం జరుగు తుందని పథకాలు వివరించారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్య క్షుడు లక్ష్మిరెడ్డి, ఐ టిడిపి మండల అధ్యక్షుడు పాపన మల్లికార్జునరెడ్డి, దాసరి శ్రీనివాసులు, ఎంపిటీసీ భాస్కర్‌రెడ్డి, గంగిరెడ్డి, రాజేష్‌కుమార్ రెడ్డి(చిన్నా), వీరయ్య, జలీల్, గోవిందు, సుబ్బయ్య, బండి వెంకటేష్, మహబూబ్ బాష, తుట్టే రాము యాదవ్, పల్లె గంగాధర్, తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆందోళన



రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం తమకు రావల్సిన బకాయిలన్నీ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఉద్యోగ ఉపాధ్యాయులు స్ధానిక తహశీల్దారు కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. భోజన విరామ సమయంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రాజంపేట తాలూకా ఎన్‌జిఓ సంఘం అధ్య క్షులు, జెఏసి ఛైర్మన్ ఎస్.వి. రమణ మాట్లాడుతూ బకాయిలు వెంటనే చెల్లించాలంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం తహశీల్దార్ ఇన్బునాథన్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏపి ఎన్‌జిఓ ఉపాధ్య క్షులు పి. శేషఫణి, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బిల్లా హరిప్రసాద్, కళ్యాణ్, సుధాకర్, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఎపిజెఎసి ధర్నా




రైల్వేకోడూరు రూరల్ ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు రైల్వేకోడూరులో ధర్నా, ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వేకోడూరు ఎంఆర్‌ఓ కార్యాలయం ఎదురుగా జెఏసి ఛైర్మన్ పోలిచెర్ల ఓబులేసు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓబులేసు మాట్లాడుతూ 30శాతం మధ్యంత భృతిని వెంటనే ప్రకటించాలనీ, జీపిఎఫ్ పిఆర్‌సి అరియర్స్, సరెండర్ లీవులు, పిఆర్‌ఎస్‌ను వెంటనే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. జీపిఎస్‌ను రద్దు చేసి ఓపియస్ అమలు చేయాలని కోరారు. కోశాధికారి షేక్ మహమ్మద్ అస్లాం, వైస్ ప్రెసిడెంట్ సంతోష్‌రెడ్డి, గౌరీశంకర్. విజయ్‌కుమార్ వర్మ, అసోసియేట్ ప్రెసిడెంట్ రవికుమార్ పాల్గొన్నారు.

# బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీలో ప్రవీణ్ రెడ్డి



ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని 32వ వార్డు పవర్‌హౌస్ రోడ్డులో మాజీ కౌన్సిలర్ సీతారామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బాబుష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి పాల్గొ న్నారు. ఈ సంధర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని ప్రజా సంక్షేమ పథకాలను వివరిస్తూ సంబంధిచిన కరపత్రాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో భరత్‌కుమార్ రెడ్డి, రాజసింహారెడ్డి, బద్వేల్ ప్రసాద్‌రెడ్డి, మేరువ కుమార్, మేరువా మూర్తి, 41వ వార్డు శూలం శివప్రసాద్, పాణ్యం సుబ్బ రాయుడు, రాజుపాళెం మండల కన్వీనర్ ధనిరెడ్డి విశ్వనాధఠెడ్డి, వెలవలి పద్మ నాభరెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి గెలుపును ఎవరూ ఆపలేరు

## సీఎం సురేష్‌నాయుడు



ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి గెలుపును ఎవరు ఆపలేరని టిడిపి రాష్ట్ర నాయకుడు సీఎం సురేష్‌నాయుడు పేర్కొన్నారు. శనివారం సీఎం సురేష్ నాయుడు ఆధ్వర్యంలో టిడిపి నేతలు, కార్యకర్తలు రామేశ్వరంలోని మునిస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి పెద్దఎత్తున ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. సీఎం సురేష్‌నాయుడు రామేశ్వరం వీధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించి తెలుగుదేశానికి ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్ధించారు. ఈ సంధర్భంగా సీఎం సురేష్‌నాయుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేష్ రాష్ట్రం బాగుపడాలంటే మళ్లీ ముఖ్య మంత్రిగా చంద్రబాబు నాయుడుని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని, ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని, రాష్ట్రాన్ని అప్పుల పాటు చేసి అభివృద్ధి నిరోధకుడిగా మిగిలాడని కావున అటు వంటి వ్యక్తిని గద్దె దింపియాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ కార్య క్రమాన్ని ప్రారంభించేందుకు మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వీఎస్ ముక్తియార్, రాజుపాళెం మాజీ మండలాధ్యక్షుడు శెట్టిపల్లె ప్రభాకర్‌రెడ్డి, తెలుగుయువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, కొట్టాల జగన్‌మోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఖలీల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిఎం సహాయనిధి పేదలకు వరం

## జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి



రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

సిఎం సహాయనిధి పేద, బడుగు, బలహీన వర్గా వరాఇకి వరమని జడ్‌పి ఛర్మన్ శనివారం ఆయన తన నివాసంలో నియోజ్వర్గంలో 9మందికి మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అంద జేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారు మంచి వైద్యం కోసం ఇబ్బంది పడాల్సిన అవసరం లేదనీ, తన దృష్టికి తెస్తే సిఎం సహాయనిధి ద్వారా ఆర్థికంగా సాయం అందిస్తా మన్నారు. కార్యక్రమంలో వీరబల్లి మండల పరిషత్ అధ్యక్షులు గాలివీటి రాజేంద్రనాథ్‌రెడ్డి, ఎంపిటిసి నాగభూషణం, రాంచిన్నారెడ్డి, రామాంజనేయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల శ్రమదానం



రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

రాజంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందని ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు శనివారం రెండు రోజుల కార్యక్రమంలో భాగంగా పుల్లంపేట వత్తలూరు గ్రామంలో శ్రమదానం చేశారు. డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ అధికారి రాజమోహన్‌రెరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు గ్రామంలో పర్యటించారు. అపరిశుభ్రంగా ప్రాంతాల్లో చెత్తను ఏరివేసి శుభ్రం చేశారు. రాజమోహన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే సామాజిక సేవ చేయడం అలవరచుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ వెంకటనర్సయ్య, ఉపాధ్యాయులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# శ్రీక్రిష్ణా అవతారంలో భక్తులకు దర్శనం

రామసముద్రం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :



మండల కేంద్రంలో వెలసిన శ్రీలక్ష్మీ జనార్ధన స్వామి ఆలయంలో శనివారం శ్రీక్రిష్ణా అవతారంలో భక్తులకు దర్శనం అందించారు. లక్ష్మీ జనార్ధనస్వామికి ఆల య అర్చకులు పార్ధసారధి బటర్ కులశే ఖర్ బటర్ తెలిపారు. ఈ సంద ర్భంగా స్వామివారి దశావతారంలో భాగంగా ప్రతి రోజూ ఒక్కో అవతారంలో భక్తులకు స్వామివారు దర్శనమిస్తారని అర్చకులు తెలిపారు.

# కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో కస్తూరి, మాచినేనికి సన్మానం



రైల్వేకోడూరు రూరల్ ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

కాకతీయ సేవా సమితి కమ్మభవన్ శంకుస్థాపన కార్యక్రమానికి కోడూరు టిడిపి ఇన్‌ఛార్జి కస్తూరి విశ్వనాథనాయుడును ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వరనాయుడును కమ్మసంఘం అధ్యక్షులు గొల్లపూడి శివనారాయణ చౌదరి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కస్తూరి విశ్వేశ్వరనాయుడు మాట్లాడుతూ కమ్మవారికి అండగా ఉంటామనీ, కమ్మభవన్‌కు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి బిసి సంఘం నాయకులు కమతం నాగరాజు, మాజీ సర్పంచ్ గడికోట సుబ్బ రాయుడు, పోకల మణి, నరసింహులు, మల్లి, ఎన్. నవీన్, బి. రాజ శేఖర్, అనితా దీప్తి, కస్తూరి శివప్రసాద్ ఆధ్వర్యంలో కస్తూరి మాచినేనిని గజమాలతో సత్కరించారు.

# రెవెన్యూ సమస్యలు పరిష్కరించండి : డిటి



రైల్వేకోడూరు రూరల్ ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

మండలంలో ఉన్న రెవెన్యూ సమస్యలను ఫిర్యాదులు వచ్చిన వెంట నే వేగవంతంగా పరిష్కరించాలని డిప్యూటీ తహశీల్దార్ అమరేశ్వరి అన్నారు. శనివారం ఆమె తన కార్యాలయంలో విఆర్‌ఓలతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సమస్యల పట్ల వస్తున్న బాధితులను తిప్పుకోవద్దనీ, వెంటనే సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐ రాజశేఖర్, విఆర్‌ఓలు నిరంజన్, చాంద్‌బాష, పెంచలయ్య పాల్గొన్నారు.

# బీజేపి వినతిపై స్పందించిన పరిశ్రమల శాఖ

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

బిజెపి ప్రొద్దుటూరు అసెంబ్లీ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు వినతిపై విశ్వకర్మ పథకంపై సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ఆదేశించారు. ప్రొద్దుటూరు అసెంబ్లీ నియోజికవర్గానికి సంబంధించి విశ్వకర్మ పథకం అమలులో జాప్యం చేయకూడదని కోరుతూ గొర్రె శ్రీనివాసులు ఇటీవల జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. దీనిపై కలెక్టర్ వెంటనే స్పందించి జిల్లా పరిశ్రమల శాఖ అధికారులతో మాట్లాడారు. వెంటనే ప్రొద్దుటూరు అసెంబ్లీ నియోజికవర్గానికి సంబంధించి ఈ పథకం అమలుకు సత్వర చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా పరిశ్రమల శాఖ అధికారి జిల్లా ప్రజా పరిషత్ అధికారికి ఆదేశాలు జారీ చేశారు. ఇందులో ట్రైనింగ్ సెంటర్‌లను ఏర్పాటుచేయాలని ప్రజలకు అందుబాటులో ఉండే ప్రదేశాలలో ఎక్కువ సంఖ్యలో ఈ కేంద్రాలు ఏర్పాటు చేయాలని శ్రీనివాసులు కోరారు.

# మృతుడి చిత్రపటానికి ఎమ్మెల్యే నివాళి

## పోతురాజు శ్రీను మృతి బాధాకరం



రైల్వేకోడూరు రూరల్ ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

మండలంలోని కోనేటి రాజు కండ్రిగ గ్రామానికి చెందిన పోతురాజు శ్రీను మృతి చెందడం అత్యంత బాధాకరమని అన్నారు. ఎమ్మెల్యే కొరముట్ల అన్నారు. శనివారం సాయంత్రం ఆయన మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. శ్రీను తనతో ఎంతో సఖ్యతగా ఉండేవారనీ, ఆయన మృతి బాధాకరమని చెప్పారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ ఛైర్మన్ ముద్దలూరు శివరామరాజు, రిటైర్డు వ్యాయామ ఉపాధ్యాయులు శివశంకర్‌రాజు, కన్వీనర్ సుధాకర్‌రాజు ఉన్నారు.

# మొక్కలు నాటుదా పర్యావరణాన్ని కాపాడుదాం



వైవీయూ ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ -3 యూనిట్ వి. రమాదేవి అధ్వర్యంలో వారం రోజుల పాటు జరిగే ప్రత్యేక శిబిరం లో భాగంగా రెండవ రోజు అలంఖాన్ పల్లి గ్రామమైన పల్లెలో విద్యార్థులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య బి. ఆంజనేయ ప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య ఈ.సీ. సురేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరూ మొక్కలను రక్షిస్తూ ప్రతి ఒక్కరు తమ తోటి వారి చేత కూడా మొక్కలను నాటించాలని, మొక్క ల వలన ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని విద్యార్థులకు సూచించారు. మొక్కల పెంపకమే కాదు వాటిని నీరు పోసి సంరక్షించాలని కోరారు. మొక్కలు పెంచడంతో వర్షాలు, పరిశుభ్రత, స్వచ్ఛమైన గాలి లభిస్తుందన్నారు. భవిష్యత్ తరాలకు పచ్చదనం, స్వచ్ఛమైన వాతావరణం అందించినవాళ్లమవుతామన్నారు. మానవ జాతికి మొక్కలే ఆధారమన్నారు.ఈ కార్యక్రమంలో సేవా పథక ప్రోగ్రామ్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి




బద్వేలు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :

ప్రస్తుత కాలుష్యం పెరిగిపోతున్న రోజులలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని ఎస్ఎస్ఎస్ యూనిట్ సమన్వయకర్త హెచ్. ఈశ్వరయ్య పేర్కొన్నారు. వీరారెడ్డి కళాశాలల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో దత్తత తీసుకున్న గుంతపల్లె గ్రామ పొలంలో జగనన్న కాలనీలో 50 మంది వాలంటీర్లతో కలిసి మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ వృక్షాలను రక్షించుకున్నట్లయితే అవి మన భావితరాల వారిని కాపాడతాయన్నారు. విద్యార్ది దశ నుంచే ఇలాంటి సామాజిక కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొని పలువురికి ఆదర్శంగా నిలవడం అభినందనీయమన్నారు. ఈ కార్య్రమంలో గుంతపల్లె సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ రామమోహన్‌రావు, యన్ఎస్ఎస్ యూనిట్ సమన్వయకర్త దొరస్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులను వేధిస్తే తిరుగుబాటు తప్పదు



బద్వేలు రూరల్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :

ఉద్యోగ, ఉపాధ్యాయులను వేధిస్తే ప్రభుత్వానికి పతనం తప్పదనం ఏపీ జేఏసీ నేతలు నరసింహారెడ్డి, అమర్‌నాథరెడ్డి, మాదన విజయ్‌కుమార్, రామచంద్రారెడ్డిలు హెచ్చరించారు. శనివారం ఏపీ జేఏసీ ఆధ్వర్యంలో బద్వేలు తాలూకా కమిటి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అనంతరం తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలన్నింటిని తక్షణమే చెల్లించాలని, అసలు ఉద్యోగులకు తెలియికుండా వారి సొమ్మును వాడుకునే హక్కు ఈ ప్రభుత్వానికి ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. ఇప్పటికే ఉద్యోగులకు రూ.21 వేల కోట్లు ప్రభుత్వం బకాయి పడిందని దీనిపై ఈ ప్రబుత్వ వైఖరేంటో స్పష్టం కావాలన్నారు. ఉద్యోగుల అండదండలతో అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం వారిపట్ల దుర్మార్గంగా వ్యవహరించడం సరికాదన్నారు. అధికారంలోకి వచ్చిన వారంలోపే పాత పెన్షన్ విధానం అమలు చేస్తామని హామీ ఇచ్చినా నేటికి ఆ హామి అమలుకు నోచుకోలేదని దుయ్యబట్టారు. పీఆర్సీ అమలయ్యేంతవరకు 30 శాతం మధ్యంతర భృతిని చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏపీ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడుతున్నా ఈ ప్రభుత్వానికి ఏమాత్రం పట్టడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన మధ్యంతర భృతిని చెల్లించాలని లేనిపక్షంలో ఈ నెల 27వ తేదిన ఛలో విజయవాడ కార్యక్రమం నిర్వహించి పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎన్జీవో తాలూకా ఉపాధ్యక్షులు మల్లికార్జునరావు, వెంగయ్య, ట్రెజరర్ శివరామిరెడ్డి, జాయింట్ సెక్రటరీ వెంకట్మ, ఏపీ పెన్షనర్స్ అసోసియేషన్ తాలూకా అధ్యక్షులు మీనాక్షిరెడ్డి, కత్తి బ్రమ్మయ్య, గంగన్న పాల్గొన్నారు.

## నరసింహ స్వామిని దర్శించుకొన్న జబర్దస్త్ కమెడియన్స్



గోపవరం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త;

మండలంలోని వల్లెరవారిపల్లెకు సమీపంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని జబర్దస్త్ మెడియ్స్ కన్నుల పండుగగా ద్శించుకొన్నారు. మాఘ మాసం రెండవ శనివారం భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజాభిషేకాలను నిర్వహించారు. పలు రకాలైన పూల మాలలతో చేసిన స్వామి అలంకరణ పట్ల భక్తులు ఆనందోత్సాహాలను పొందారు. ఆలయ పూజారి పెంచలయ్య భక్తులకు ఉత్తమ సేవలందిచారు. స్వామి కార్యక్రమం వీడియో ద్వారా సుదూర ప్రాంతాలకు ప్రసారం అయింది. జబర్దస్త్ కమీడియన్ చిట్టిబాబు ఆయన కుటుంబీకులు స్వామిని దర్శించు కొన్నిరు. అనంతరం తీర్ధ ప్రసాదాలతో పాటు, అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.

## జగన్‌జైత్ర యాత్ర కొనసాగాలి

– రాప్తాడు సిద్ధం సమరభేరికి తరలిరండి



పులివెందుల టౌన్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త ః

అనంతపురం జిల్లా రాప్తాడులో నిర్వహిస్తున్న యుద్ధం సమరభేరికి వైకాపా శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చి జగన్‌మోహన్‌రెడ్డి జైత్రయాత్ర కొనసాగింపునకు ఆశీర్వచనాలు అందించాలని పులివెందుల మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం పులివెందులలోని తన క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డిలతో పత్రికా ముఖంగా ప్రసంగిస్తూ భీమిలినుండి ఎన్నికల శంఖారావం పూరించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదివారం అనంతపురం జిల్లాలోని రాప్తాడు వేదికగా సభ నిర్వహించడం జరుగుతుందని, ఇప్పటికే వాటికి సంబంధించి అన్నిరకాల ఏర్పాట్లు పూర్తి అయ్యాయన్నారు. భీమిలి, ఏలూరు సభలు విజయవంతంతో కార్యకర్తలు మరింత ఉత్సాహంతో కదిలి రావాలని, అన్నివర్గాల వారికి కుల, మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు పరుస్తున్నారని, ఈ పథకాలన్నీ కేవలం ముఖ్యమంత్రి పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు చిత్తశుద్ధితో అమలు పరుస్తున్నారని, ఇదే సంక్షేమ రాజ్యం కొనసాగాలంటే రానున్న కాలంలో కూడా ముఖ్యమంత్రికి అండదండలు అందించి ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ముఖ్యమంత్రికి తమ ఓటు ద్వారా మద్దతు పలికేందుకు అందరినీ సన్నద్ధం చేసేందుకు ఇటువంటి సభలు దోహదపడతాయని, కావున వైఎస్ఆర్‌సీపీ శ్రేణులు అధిక సంఖ్యలో సమరభేరికి తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## సిద్ధం సభకు అధిక సంఖ్యలో ప్రజలు తరలిరావాలి

ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



పీలేరు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్తః

నేడు అనంతపురం జిల్లా రాప్తాడులో జరిగే యుద్దానికి సిద్ధం కార్యక్రమానికి నియోజకవర్గంలోని ఆరు మండలాలు కేవి.పల్లె, కలకడ, కలికిరి, పీలేరు, గుర్రంకొండ, వాల్మీకిపురం మండలాల నుంచి ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచిలు, వార్డుమెంబర్లు, సచివాలయ కన్వీనర్లు వైసీపీ నాయకులు అందరూ ప్రజలను అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం వాల్మీకిపురం లో నాయకుల సమావేశం నిర్వహించారు. సిద్ధం సభకు వస్తున్నవారు ఉదయం 5గంటలకు బయలుదేరాలన్నారు. అనంతరం సిద్ధం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్లు దండు జగన్‌మోహన్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, నీళ్ళ భాస్కర్, కమలాకర్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, ముక్తియార్ పాల్గొన్నారు.

## స్వచ్ఛదంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి



మైదుకూరు పిబ్రవరి 17,ప్రభాత వార్త :

మైదుకూరు మునిసిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి గొల్లపల్లె దళితవాడలో ఎలక్షన్ కార్యక్రమంలో భాగంగా మైదుకూరు అర్బన్ ఇన్‌స్పెక్టర్ ఎపి.మస్తాన్ మరియు వారి పోలీసు బృందంతో పాల్గొని ఊరి ప్రజలతో మాట్లాడుతూ ఎలక్షన్ కోడు దగ్గరలో ఉన్న సందర్భంగా ఎవరేగాని ఎటువంటి సమస్యలకు గాని ఎటువంటి గలాటాలకు గాని లోను కాకుండా అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉంటు స్వచ్ఛందంగా ఒటు హక్కు వినియోగించుకోవాలని ఎలక్షన్ లో ప్రశాంతంగా జరిగే వాతావరణాన్ని కలిగించేలా ప్రజలు సహకరించాలని తెలపడం జరిగింది. ఎవరైనా అలా అసాంఘిక కార్యమ్రాలకు పాల్పడితే చట్ట వ్యతిరేక పనులతో చట్టం చేతులోకి తీసుకోని గలాటలు వంటివి కోరి తెచ్చుకున్న చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఊర్లల్లో ఎటువంటి సమస్యలు ఉన్న, ఎటువంటి గలాటలు జరిగిన 100కు కాల్ చేసి ఇన్ఫర్మేషన్ ఇవ్వాలని కోరారు. ఇన్ఫర్మేషన్ ఇచ్చిన తక్షనమే చర్యతీసుకోవడం జరుగుతుందని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఏపి.మస్తాన్ ఆదేశాలు జారీచేశారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ



వేంపల్లె, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త ః

వేంపల్లెలోని భవిత దివ్యాంగుల కేంద్రంలోని విద్యార్థులకు ఉపకరణాలు పంపిణీ చేసినట్లు ఎంపీడీవో దివిజసంపతి తెలిపారు. శుక్రవారం విద్యాశాఖ, అలింకో సంస్థల ఆధ్వర్యంలో వివిధ లోపాలతో బాధపడుతున్న వారిని గుర్తించి దాదాపు 5మంది చిన్నారులకు వీల్చఐర్లు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగ చిన్నారులకు వీల్‌చైర్లు ఎంతో ఉపయోగకరమని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనారోగ్యంతో బాధపడుతున్న దివ్యాంగ చిన్నారికి రూ.1000లు ఎంఈవో 1 జాఫర్ సాదిక్ అందించారు. భవిత దివ్యాంగుల కేంద్రంలో చదువుతున్న విద్యార్థులు చక్కగా చదువులో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంఈవో2 స్టాలిన్‌ఐజాక్, ఐఈఆర్పీలు యశోద, సుజాత, ఫిజియోథెరిఫిస్టు డాక్టర్ ఆనంద్, హెచ్ఎం రాజేశ్వరమ్మ, ఉపాధ్యాయులు సుకన్య, అబ్దుల్ ఖాదర్, తదితరులు పాల్గొన్నారు.

– చిన్నారులకు భోజనం ఏర్పాటు ః

జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఆర్ట్స్, క్రాఫ్ట్ ఉపాధ్యాయురాలు ప్రభావతి, శ్రీనివాసులురెడ్డి దంపతుల కుమార్తె నేహశ్రీ పుట్టినరోజు సందర్భంగా భవిత దివ్యాంగ చిన్నారులకు భోజనం ఏర్పాటు చేశారు.

## ఆరోగ్యం పట్లా అప్రమత్తంగా ఉండాలి

డిప్యూటీ డిఎమ్‌హెచ్ఓ మల్లేష్



గోపవరం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త;

ఆరోగ్యం పట్లా ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డిఎమ్‌హెచ్ఓ మల్లేష్ అన్నారు. స్దానిక ప్రభుత్వాసుపత్రిని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాదినిరోదక శక్తిని ప్రతి ఒక్కరూ పెంపొందించుకోవాలన్నారు. సిబ్బంది పని తీరు పట్లా సంతోషించారు. మండల వైద్యాధికారి మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందించే విలువైన వైద్యాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగించుకోవాలన్నారు. పలు ఆరోగ్య అంశాలను చర్చించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ శివరామిరెడ్డి, సిహెచ్ఓ గౌస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా జాయింట్ సెక్రెటరీగా పోరెడ్డి జశ్వంత్‌రెడ్డి



పులివెందుల, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త ః

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం జిల్లా జాయింట్ సెక్రెటరీగా పోరెడ్డి జశ్వంత్‌రెడ్డి (నాని) నియమితులయ్యారు. తనకు పదవి వచ్చేందుకు సహకరించిన అందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## ఉప కులపతి ఆకస్మిక తనిఖీ



పులివెందుల, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త ః

పులివెందులలోని జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలను శనివారం అనంతపురం ఉప కులపతి ప్రొఫెసర్ జివిఆర్ శ్రీనివాసరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈయన ఉప కులపతిగా బాధ్యతలు తీసుకున్న తరువాత మొదటిసారిగా పులివెందుల కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అన్ని డిపార్ట్‌మెంట్ల దగ్గరకు వెళ్లి పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. అలాగే ఈసీఈ డిపార్ట్‌మెంట్ సెమినార్ హాల్‌లో అధ్యాపక, అధ్యాపకేతర బృందంతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ఆయన కళాశాల అభివృద్ధికి కావల్సిన మార్గదర్శకాలను దిశా నిర్దేశం చేశారు. త్వరలో న్యాక్ కమిటి వస్తున్నందున తమ గ్రేడ్ సాధించేందుకు కావల్సిన సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శశిధర్, ఐక్యూఏసీ డైరెక్టరు ప్రొఫెసర్ జి.వి.సుబ్బారెడ్డి, కళాశాలప్రిన్సిపల్ ప్రొఫెసర్ రమణారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎం.సూర్యనారాయణరెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## యురేనియం మైన్స్ భద్రతను పరిశీలించిన అధికారులు

పులివెందుల రూరల్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త ః



తుమ్మలపల్లె యురేనియం మైన్స్ భద్రతను అధికారులు శనివారం పరిశీలించారు. మైన్స్ లో ప్రథమ వారోత్సవాల్లో భాగంగా ఎం.ఎస్.రావు సూచనల మేరకు ఇతర మైన్స్‌ల నుండి పర్యవేక్షణాధికారులైన కె.కె.రావు, సీఈవో ప్రభాకర్‌రెడ్డి, నెల్లూరు డివిజన్ మైకా మైన్స్ నుండి వేలూరు వాసు, సర్వేయర్ శేఖర్ నాయుడులు విచ్చేశారు. వీరితో పాటు అభిజిత్, లక్ష్మిరంగయ్య, గణేష్, రాజులతో కలిసి అండర్ గ్రౌండ్‌లోని పని ప్రదేశాలను, వెంటిలేషన్, భద్రతలను పరిశీలించి మైన్స్ మేనేజరు శేఖరంబాబు, సెక్షన్ ఇన్‌ఛార్జి మోహన్‌రెడ్డి, గౌతమ్, వాసుదేవరెడ్డిలకు తగు సలహాలు, సూచనలు ఇచ్చారు.

## విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికితీయడమే ఉపాధ్యాయుల ధ్యేయం



వేంపల్లె, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త ః

విద్యార్థులకు చదువుపట్ల ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడమే ఉపాధ్యాయుల ధ్యేయమని వేంపల్లె ఎంఈవోలు జాఫర్‌సాదిక్, స్టాలిన్‌ఐజాక్‌లు పేర్కొన్నారు. శనివారం వేంపల్లెలోని మెయిన్‌బజార్‌లో ఉన్న ఉర్దూ ప్రైమరీ మెయిన్ పాఠశాల, భారతి పాఠశాలలను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడున్న ఉపాధ్యాయులతో ఆయన కాసేపు సమావేశమై సూచనలిచ్చారు. రికార్డులు తనిఖీ చేశారు. అలాగే ఎంఈవో జాఫర్‌సాధిక్ ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థులకు బోధించారు. నాడు-నేడు పనులపై ఆరా తీశారు. ప్రధానోపాధ్యాయురాలు వనిపెంట షకీల, ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, ఉపాధ్యాయులు సంగమేశ్వర్‌రెడ్డి, పర్వీన్, కవిత, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు గుర్తింపు, ప్రతిష్టలు తేవాలి



కురబలకోట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :

పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు గుర్తింపు, ప్రతిష్టలు తేవాలని ఎంపిపి దస్తగిరిసాబ్, మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్‌రెడ్డిలు అన్నారు. శనివారం కురబలకోట హైస్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులకు విజయస్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు పదవ తరగతి తొలిమెట్టుని ప్రావీణ్యతను బట్టి విద్యార్థుల భవిష్యత్తు ఆదారపడి ఉంటుందని ఇష్టపడి కష్టపడి చదవాలన్నారు. విద్యార్థులకు సరైన దశ,దిశ రూపొందించాలని అధికారులను వారు కోరారు. ప్రభుత్వం ప్రాథమిక విద్యావ్యాప్తికి అనేక సంస్కరణలు తీసుకువచ్చిందని తెలిపారు. విద్యాసంస్కరణ కమిటీ మెంబర్ ఈశ్వరయ్య మాట్లాడుతూ సాంకేతిక విద్యను అందించేందుకు జగనన్న ప్రభుత్వం పాఠశాలల రూపురేఖలే మార్చి ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలున ద్వారకనాథ్, శ్రీనివాసులు, హెచ్ఎం వెంకటశివ, కోఆప్షన్ మెంబర్ యహసానుల్లా, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మద్యాహ్నభోజనం రుచి, శుచిగా ఉండాలి

ఎంపిపి దస్తగిరిసాబ్



కురబలకోట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :

విద్యార్థులకు ఒడ్డించే మద్యాహ్న భోజనం రుచి, శుచిగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపిపి దస్తగిరిసాబ్ అన్నారు. శనివారం కురబలకోట జడ్పిహైస్కూల్‌లో మద్యాహ్న భోజన నిర్వహణ తీరును ఆయన పరిశీలించారు. జగనన్న ప్రభుత్వం విద్యార్థుల కోసం రుచికరమైన భోజనం అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపిందన్నారు. మద్యాహ్న భోజనం నాణ్యత ఉండేలా నిర్వాహకులు ఒడ్డించాలన్నారు. మద్యాహ్నభోజనాన్ని ఆయన పరిశీలించి సంతృప్తిని వ్యక్తపరిచారు. ఆయన వెంట ఎంఈఓలు ద్వారకనాథ్, శ్రీనివాసులు ఉన్నారు.

## మండెం లక్ష్మీ నరసింహస్వామికి ప్రత్యేక పూజలు



చిన్నమండెం, ఫిబ్రవరి 17(ప్రభాతవార్త):

మండలంలోని దేవగుడిపల్లె గ్రామంలో జల్లావాండ్లపల్లె సమీపంలో మాండవ్యానది ఒడ్డున వెలసిన మహిమాన్వితుడు మండెం లక్ష్మీ నరసింహస్వామికి శనివారం వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి శనివారం స్వామి వారి దర్శనానికి మండల వాసులే కాక వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తారు. వారికి పూజల అనంతరం తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సిద్ధం సభకు సిద్ధం కండి

ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ రెడ్డి

వీరబల్లి, పిబ్రవరి17,ప్రభాత వార్త :

మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు అందరూ నేడు రాప్తాడులో జరిగే జగనన్న సిద్ధం సభకు సిద్ధమై రావాలని మండల ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ రెడ్డి ఒక ప్రకటనలో తోలిపారు. శనివారం ఆయన తన నివాసంలో విలేఖర్లతో మాట్లాడుతూ రాప్తాడులో జరిగే జగనన్న ఎన్నికల శంఖారావం సభకు సిద్ధం సభకు బారీగా తరలి రావాలని తెలిపారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అనేక విషయాలు ప్రజలతో చర్చించేందుకే ఈ సిద్ధం సభలు ఏర్పాటు చేయడం జరిగిందాన్నరు. కావునా మండలంలోని ప్రజలందరూ తప్పక హజరై సభను విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. మండలం నుండి 6బస్సులు మరియు చిన్న వాహనాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కావునా ప్రజలందరూ తమ తమ నాయకులను కలసి వారికి కేటాయించిన వాహనాలలో రావాలని తెలిపారు.

## నిమ్మనపల్లె తహశీల్దార్‌గా బాలాజిరాజు



నిమ్మనపల్లె, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా నిమ్మనపల్లె తహశీల్దార్ బాలాజిరాజు శుక్రవారం పదవీబాధ్యతలుచేపట్టారు. ఇతను అన్నమయ్యజిల్లా కలెక్టరేట్‌లో ఏఓగా పనిచేస్తూ బదిలీ కాగా ఇక్కడ పనిచేయు తహశీల్దార్ మంజుల ఇటీవల పదవీవిరమణ పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేలలా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## వాల్మీకిపురానికి ఆర్టీసి బస్సు నడిచేనా

నిమ్మనపల్లె, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన నిమ్మనపల్లె నుంచి వాల్మీకిపురంకు ఆర్టీసి బస్సు నడిచేనా అని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మార్గంలో ప్రయాణీకులు వెళ్ళాలన్నా, రోగులు, విద్యార్థులు బస్సు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రమైన రాయచోటికి వెళ్ళాలన్నా, పుణ్యక్షేత్రమైన తిరుమలకు వెళ్ళాలన్నా వాల్మీకిపురం మీదుగానే వెళ్ళాల్సి ఉంటుంది. సంబంధిత ఆర్టీసి అధికారులు చర్యలు తీసుకొని బస్సును నడపాలని తెలిపారు.

## బస్సులు లేక వెలవెలబోయిన బస్టాండు

అనంతపురం సీఎం సిద్ధం సభకు 62 ఆర్టీసీ బస్సులు తరలింపు



పీలేరు, ఫిబ్రవరి 17ప్రభాతవార్తః

పట్టణంలోని ఆర్టీసీ బస్టాండులో బస్సులు లేక వెలవెలబోయింది. పల్లెలలకు వెళ్లే బస్సులు కూడా రద్దుచేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అనంతపురం జిల్లా రాప్తాడులో జగన్‌రెడ్డి సిద్ధం సభకు ఆదివారం 18న జరగనుండగా ఒకరోజు ముందే పీలేరు నుంచి ఆర్టీసీ బస్సులు తరలించారు. స్థానిక డిపోకు చెందిన 85 బస్సులు ఉండగా అందులో 62 బస్సులు సీఎం సభకు తరలించడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దూర ప్రాంతాలకు వెళ్లనున్న ప్రయాణికులు వరుసగా రెండురోజులు బస్సులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం పల్లెవెలుగు సర్వీసులు కూడా లేని పరిస్థితి ఏర్పడింది. ఇక ప్రయివేటు వాహనాలు కూడా అంతంత మాత్రమేనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రజా ప్రయాణికుల ప్రయోజనాల కంటే సభలు సమావేశాలే ముఖ్యమా అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారన్నారు.

## నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జిగా సుధీర్‌రెడ్డి

పీలేరు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్తః

పీలేరు నియోజకవర్గంలోని పీలేరు, కేవి.పల్లె మండలాలకి వైసీపీ ఎన్నికల ఇన్‌చార్జిగా పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి రెండు మండలాల ఎన్నికల ఇన్‌చార్జిగా నియమితులైయ్యారు. ఈసందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ వైసీపీ పార్టీ గెలుపే లక్ష్యంగా మనందరం కలిసి పనిచేయాలని అన్నారు.

వార్త విలేకరులు కావలెను
వార్త దినపత్రిక నందు పనిచేయుటకు క్రింద తెలిపిన మండలాల వారిగా అనుభవజ్ఞులైన విలేకరులు కావలెను.
కడప జిల్లా
కడప కలెక్టరేట్, వల్లూరు, అట్లూరు, కాశినయన.
అన్నమయ్య జిల్లా
పుల్లంపేట, నందలూరు, సుండుపల్లి, గుర్రంకొండ, వాయల్పాడు, పెనగలూరు.
సంప్రదించవలసిన చిరునామా:
వార్త ప్రాంతీయ కార్యాలయం, రాజీవ్‌పార్కు దగ్గర, హౌసింగ్‌బోర్డు కాలని, కడప. సెల్: 9848787289, 8919566086.
ఇంటర్వ్యూ తేది: 19-02-2024 (సోమవారం)